# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 50 ప్రకాశం, బుధవారం 19-11-2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349





క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా..మార్కాపురం... దళితులు, మైనారిటీలు,అట్టడగు వర్గాల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ సామాజిక న్యాయం, ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరుతూ సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి క్రిష్ణ గౌడ్, పార్టీ నాయకులు అందె నాసరయ్య, పట్టణ పార్టీ కార్యదర్శి చిత్తూరి పెద్దన్న, గిద్దలూరు నియోజకవర్గ పార్టీ నాయకులు ఢాకా పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు....

## సువార్తను అభినందించిన పట్టణ ఎస్ఐ శివ నాగరాజు




క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, గుడ్లూరు మండలం లోని చెమిడిద పా డుకు చెందిన గద్దె సువార్తమ్మ కు కందుకూరు పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ సమీపంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఒక బంగారు గొలుసు దొరికింది.పట్టణ ఎస్సై శివనాగరాజును మంగళవారం కలిసి చైన్ ను ఆమె అందజేశారు. ఆమె నిజాయితీని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి నిజాయితీగల వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. అదేవిధంగా చేను పోగొట్టుకున్న వారు పట్టణ పోలీస్ స్టేషన్ లో తనను సంప్రదించామని తెలిపారు.

## అసిస్టెంట్ కమిషనర్ తో సమావేశమైన అమరావతి రైతులు.. డిమాండ్లపై చర్చ!




అమరావతి ప్రాంత రైతులు %జ=ణూ% అసిస్టెంట్ కమిషనర్తో రాజధాని ప్రాంతంలోని ప్రధాన కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించి, తమ సమస్యలు, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కార్యాలయం అందుబాటులో ఉండటం ఉపయోగకరంగా ఉందని, తమ అనుమానాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకున్నామని తెలిపారు. తాము కోరిన అమరావతి డీ-నోటిఫికేషన్‌ను రానున్న పార్లమెంట్ సమావేశాల్లో చేస్తామని, అలాగే %=%5 జోన్‌లో కేటాయించిన వారికి స్థానికంగా ఉండే దగ్గర ప్రాంతంలో ఇచ్చి త్వరలో సెటిల్ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని రైతులు పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న మూడు రాజధానుల కేసు విషయం గురించి త్వరలో మాట్లాడి పరిష్కరిస్తామని అధికారులు చెప్పారని వెల్లడించారు. దీనితో పాటు, కరకట్ట బలోపేతం, గ్రామ కంఠాలు, జరీబు భూముల సమస్యల పరిష్కారం గురించి కోరామన్నారు. అయితే, " అధికారులు తమను హేళనగా చూస్తున్నారు" అంటూ రైతులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీవెన్స్‌లో సమస్యలు పరిష్కారం కాకుండానే 'అయినట్లుగా' మెసేజ్ లు వస్తున్నాయని, గ్రీవెన్స్ డిప్యూటీ కలెక్టర్ జయ శ్రీ పై కూడా ఫిర్యాదు చేశామని, ఇప్పటివరకు ఇచ్చిన గ్రీవెన్స్ ఫిర్యాదులు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన 14 అంశాల వినతి పత్రం గురించి ప్రశ్నించగా, రోడ్డు పోట్లు, గ్రామ కంఠాలు, జరీబు నాన్ జరీబు వంటి కొన్ని అంశాలు క్లిష్టతరమని కమిషనర్ చెప్పారని, వాటన్నిటికీ గతంలో పని చేసిన ల్యాండ్స్ డైరెక్టర్ కారణమని కమిషనర్ దృష్టికి గట్టిగా తీసుకెళ్ళామని రైతులు చెప్పుకొచ్చారు.

## అ వాస్తవాలు మాట్లాడటం సబబు కాదు..ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు






క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,తాను చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంపై అర్ధరహిత అవాస్తవ అంశాలతో పిచ్చి ప్రేలాపనలు చేస్తే పరువు నష్టం దావా వేయడానికి వెనుకాడబోనని ఎమ్మెల్యే ఇంటూరి
నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పట్టణములోని పాముురు రోడ్ లో ఉన్న టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశము మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశములో ఆయన మాట్లాడుతూ తాను 25. సంవత్సరాల నుండి స్థిరాస్తి వ్యాపారంలో ఉన్నానని, 2017 .లో 27. ఎకరాలు తెలంగాణ కృష్ణారెడ్డిపేటలో కొనుగోలు చేసి, ఎండీఏలో పర్మిషన్స్, హెచ్ఎండిఏ లో అప్రూవల్స్ పరిపూర్ణంగా తీసుకొని వ్యాపారం చేయడం జరిగిందనీ పేర్కొన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సబబు కాదని ఆయన అన్నారు.తన లేఔట్లకు అన్ని అనుమతులు ఉన్నాయని, వ్యాపారాన్ని నిబద్ధతో అంకితభావంతో చేయడం జరుగుతుందనీ చెప్పారు. తాను 100. ఎకరాల లేఔట్లను హెచ్ఎండిఏ అనుమతులకు లోబడి, ప్రభుత్వ నియమ నిబంధనలతో వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. దీనిపై లేనిపోని రాద్ధాంతాలు చేస్తే కోర్టు మెట్లక్కవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్యేకి ఏదో ఒక విధంగా చెడ్డ పేరు తేవాలని దుగ్దతో కొంతమంది ఉన్నారని, ఇది సబబు కాదని, కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎవరు, ఎలాంటి సలహాలను ఇచ్చినా తాము తీసుకోవడానికి సిద్ధంగా లిఉన్నామని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి తమ ప్రథమ ప్రాధమ్యమని చెప్పారు. 25వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ రూ 26.73లక్ష లను 39 .మందికి అంద జేశారు .సీఎం చంద్రబాబు నాయుడు, లోకేష్ ,పవన్ కళ్యాణ్ కృషి ఫలితంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం సమకూర్తోందన్నారు. అదేవిధంగా ఇటీవల వైజాగ్ లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో సీఎం. చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పలు దేశాల పారిశ్రామికవేత్తలు క్యూ కట్టారని ఆయన తెలిపారు. .బుధవారం ఎలక్షన్స్ లో ఇచ్చిన హామీ మేరకు రైతన్నలకు అన్నదాత సుఖీభవ డబ్బులురూ 2700 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపలో అందజేయనున్నారని సి టి ఆర్ ఐ. లో ప్రారంభించనునట్లు తెలియజేశారు.దేవాలయ పూజారులకు మసీదుల్లో పనిచేసే ఇమాములకు ప్రభుత్వంగౌరవ వేతనాలకై రూ 90 కోట్లను రిలీజ్ చేయనున్నట్లు ఆయన చెప్పారు.సంక్రాంతికి డివైడర్, సెంట్రల్ లైటింగ్ పూర్తిచేసి పట్టణ ప్రజలకు కానుక అందించాలనే సదుద్దేశంతో ఉన్నట్లు ఇంటూరి తెలిపారు .కందుకూరు పట్టణ అభివృద్ధిలో ఎక్కడ రాజీ పడేది లేదని ప్రజా సంక్షేమం కోసం నిరంతరాయంగా పనిచేయడం జరుగుతుందని తెలియజేశారు.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి. కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం సాకారం కానున్నట్లు తెలియజేశారు. ఈసమావేశంలోకార్యక్రమంలో పట్టణ ,మండల తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,బి. కృష్ణారెడ్డి ,పిడికిటి వెంకటేశ్వర్లు, సిహెచ్. కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఐఐ సమ్మిట్‌లో ఆ జిల్లాకు వేల కోట్ల పెట్టుబడులు.



విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రికార్డు స్థాయిలో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. సీఎం చంద్రబాబు పాలనా దక్షతకు ఈ పెట్టుబడుల ప్రవాహం నిదర్శనమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు కొనియాడారు. ఈ పెట్టుబడుల్లో నెల్లూరు జిల్లాకు పారిశ్రామికంగా భారీగా లబ్ధి చేకూరనుంది. ఈ సదస్సు విజయవంతం కావడంతో ప్రభాకర్ రెడ్డి దంపతులు తమ నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్, మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి వల్లే ఈ సీఐఐ సమావేశం విజయవంతమైందని ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం తొలుత రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను అంచనా వేస్తే, అంతకుమించి రూ.13,25,716 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం దేశంలోనే అత్యధికమని, ఇది గొప్ప విషయమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. పేపర్లపై కాకుండా నేలపై శంకుస్థాపనలు చేసి, ఆ కంపెనీలను పూర్తి చేసేలా ఫాలోఅప్ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు.

నెల్లూరు జిల్లాకు రూ.6,815 కోట్ల పెట్టుబడులు

రాష్ట్ర స్థాయి పెట్టుబడులతో పాటు జిల్లా స్థాయిలో కూడా భారీగా అభివృద్ధి జరగనుందని ఎంపీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లాకు మొత్తం రూ.6,815 కోట్ల పెట్టుబడుల ద్వారా 4,800 మందికి ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. ఈ పెట్టుబడుల్లో ప్రముఖంగా జేఎం బాక్సీ గ్రూప్ సంస్థ రూ.3 వేల కోట్లతో మెరైన్ సర్వీస్, లాజిస్టిక్స్, పోర్ట్ బేస్డ్ కంపెనీని ఏర్పాటు చేయనుండగా దీని ద్వారా 3 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే ఇండోసోల్ కంపెనీ రూ.2,200 కోట్లతో ఏర్పాటు కానుంది. ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించిన ఆర్‌సీఆర్‌టీ కంపెనీ రూ.1615 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. దీని ద్వారా 1300 మంది ఉద్యోగాలు పొందుతారని వివరించారు. త్వరలోనే గ్లాస్ తయారీ కంపెనీలు కూడా జిల్లాకు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు.పాలనా దక్షత - దార్శనికతగత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, లూలూ, బి.ఆర్. షెట్టి గ్రూప్, టైటాన్ వంటి ప్రముఖ పరిశ్రమలు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయంటే అది సీఎం చంద్రబాబు నాయుడు పాలనా నైపుణ్యం అని ఎంపీ కొనియాడారు. ఇతర రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి ఆలోచిస్తుంటే, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు రాష్ట్రాన్ని తీసుకువెళుతున్నారని ఆయన వివరించారు. 2029 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో ఉండేలా అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఇది సరికొత్త ఆంధ్రప్రదేశ్‌కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. గత 17 నెలలుగా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని, ఈ పెట్టుబడుల ప్రవాహం చూస్తుంటే ఇది సరికొత్త ఆంధ్రప్రదేశ్ అని నమ్మకం కలుగుతోందన్నారు. అనుభవం, అడ్మినిస్ట్రేషన్‌కు ఈ విజయం నిదర్శనమని చెప్పారు. ఒక ప్రాంతానికే కాకుండా మూడు ప్రాంతాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ కంపెనీలను తీసుకువచ్చారని ఆమె స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని చేరుకునే దిశగా ఈ పెట్టుబడులు దోహదపడతాయని, గత ప్రభుత్వం పేపర్‌పై పెట్టుబడులు చూపితే, తమ ప్రభుత్వం వాస్తవ పెట్టుబడులు చూపుతోందని వివరించారు. కోవూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. అందరి భాగస్వామ్యంతో జిల్లాను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బీహార్ ఎన్నికల ఓటమికి పూర్తి బాధ్యత తనదేనన్న ప్రశాంత్ కిశోర్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయానికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు జన్ సురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. ఫలితాల అనంతరం తొలిసారిగా మీడియాతో మాట్లాడిన ఆయన, తమ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోలేకపోయిందని అంగీకరించారు. ఈ వైఫల్యానికి ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న గాంధీ భీతిహర్వా ఆశ్రమంలో ఒకరోజు మౌన ఉపవాసం చేయనున్నట్లు తెలిపారు.బీహార్ రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో కొత్త పాత్ర పోషించాం. కానీ ప్రజలు మమ్మల్ని తిరస్కరించారు. మా ఆలోచనల్లోనే ఎక్కడో లోపం ఉండి ఉంటుంది. వంద శాతం బాధ్యత నాదే. చాలా నిజాయతీగా ప్రయత్నించాం, కానీ విఫలమయ్యాం. ఈ నిజాన్ని అంగీకరించడానికి ఎలాంటి ఇబ్బంది లేదు అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. గత మూడేళ్లుగా తన శక్తినంతా ధారపోసి పనిచేసినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, తాను వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పీకే స్పష్టం చేశారు. బీహార్‌ను బాగు చేయాలనే తన సంకల్పం నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.నేను తప్పులు చేసి ఉండొచ్చు, కానీ ఎలాంటి నేరం చేయలేదు. కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టలేదు. హిందూ-ముస్లిం రాజకీయాలు చేయలేదు. డబ్బులిచ్చి ఓట్లు కొనే నేరానికి పాల్పడలేదు అని వ్యాఖ్యానించారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన ప్రశాంత్ కిశోర్ పార్టీ జన్ సురాజ్ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోవడమే కాకుండా, అభ్యర్థులంతా డిపాజిట్లు కోల్పోవడం గమనార్హం.

# డిజిటల్ అరెస్ట్ పేరిట జరిగే సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయని, ఫ్రాడ్ కాల్ స్కామ్ ల ద్వారా సైబర్ మోసగాళ్ళు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. నేరగాళ్లు ముందుగా ఆన్లైన్ ద్వారా మీ ఫోన్ నెంబరు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని వివిధ మార్గాల ద్వారా సేకరించి, మీ పేరు, చిరునామా , ఆధార్ నెంబర్ తో మీ పిల్లలు/భర్త/ కుటుంబ సభ్యులు తప్పు చేసి మా ఆధీనంలో ఉన్నారని లేదా మీ పాత అకౌంట్ లోన్స్ లో మోసం జరిగిందని, బ్లూ ఫిల్మ్ చూస్తున్నారని, మీ పేరుతో ఉన్న సిమ్ కార్డుతో మరొక వ్యక్తి నేరాలు చేశారని, సిబిఐ, ఈడి, కస్టమ్, ఏసీబీ అధికారుల్లా వాయిస్/వీడియో కాల్ చేసి అసలు అధికారుల్లా ప్రవర్తిస్తూ మీతో మాట్లాడుతారు.

అచ్చం పోలీస్ ఇతర గవర్నమెంట్ అధికారులా మాదిరి పోలీస్ డిపార్టుమెంటు లోగోస్ కనపడేలా, సెట్టింగ్ వేసిన పోలీస్ స్టేషను మరియు కోర్ట్ ల నుండి పోలీస్ యూనిఫామ్, కోర్టు జడ్జి డ్రెస్ లో కనిపిస్తూ మీతో మాట్లాడి, ఇంటరాగేషన్ చేస్తున్నట్లుగా నటిస్తూ, ప్రశ్నల మీద ప్రశ్నలు అడిగి భయపెడుతూ, మీ బ్యాంక్ అకౌంట్లను కూడా ఫ్రీజ్ చేస్తామని, ఆర్‌బీఐ నుంచి అనుమతి తీసుకొచ్చామని చెప్పి నకిలీ లెటర్ చూపిస్తూ మీ అకౌంట్ లో ఉన్న డబ్బుని పోలీస్ డిపార్టుమెంటు ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేయాలంటూ అకౌంట్ వివరాలు చెప్తారని, నేరం చేయలేదని రుజువు అయ్యాక.. ఆ డబ్బును తిరిగి మీకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని నమ్మించి సైబర్ మోసగాళ్లు మీ అకౌంట్ల నుండి లక్షల్లో కాజేస్తారన్నారు.

కావున ప్రజలు అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు గాని, సీబీఐ, కస్టమ్స్, విజిలెన్స్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో అని మొదలగు సెంట్రల్ ఏజెన్సీస్ వారి పేరిట కాల్ చేసి భయపెట్టి, డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ , బ్యాంకు కార్డ్స్ డీటెయిల్స్ , %ఠూ% మరియు ఇతర వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వొద్దని ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., సూచించారు. ఎవరూ లోకల్ పోలీసులను సంప్రదించకుండా మిమ్మల్ని అరెస్ట్ చేయరని, అలా మీకు తెలియని వాళ్ళ నుండి అనుమానాస్పదంగా వీడియో కాల్స్ వస్తే కాల్ లిఫ్ట్ చేయకపోవడమే ఉత్తమమని, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ , తెలిపారు....

# గుండెపోటుతో హొంగార్డ్ గాలయ్య మృతి



**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా....** ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హొంగార్డు గాలయ్య (50) గుండెపోటుతో మృతి చెందాడు.

ఈరోజు మంగళవారం ఉదయం ఎప్పట్లాగానే విధులు నిర్వహిస్తున్న గాలయ్య గుండెనొప్పిగా ఉందని ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్ళగానే మళ్లీ గుండెపోటు రావడంతో మార్కాపురం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యలు తెలిపారు...

# వేర్వేరు మోసాల పై కేసులు నమోదు..




**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...** పట్టణంలో సోమవారం వివిధ ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు మోసాల పై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై సైదు బాబు తెలిపారు.కంభం రోడ్ లో నివాసం ఉండే డి. సుజాత తన ఇంటి దగ్గర నివాసముండే జే కోటిరెడ్డి కి సుమారు పది తులాల బంగారు ఆభరణాలు లక్ష రూపాయల నగదును అవసరానికి ఇస్తే తనకు మళ్ళీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పట్నానికి చెందిన ఎస్ కోటేశ్వరరావు ఇటీవల జె . శ్రీకాంత్ దగ్గర ఐదు లక్షల చీటీ పాడాడు. అయితే డబ్బులు అడిగితే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని తనకు న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు....

# మున్సిపల్ అధికారులు తీరు మార్చుకోరా!

## ధనికులకు ఒక న్యాయం.. పేదలకు ఒక న్యాయమా..సిపిఐ సురేష్ బాబు

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పేదల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా మిగులుతుందని ఎప్పటికీ వారి తీరు మారదా అంటూ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కాళిదాసు వారి వీధి లో ఉన్న ఒక అగ్ర నాయకుడు సామాన్యుడిని స్థలం విషయంలో ఇబ్బంది పెడుతున్నారని మా దృష్టికి రావడం జరిగిందని తెలిపారు. చల్లా మురళీకృష్ణ యాదవ్ అనే వ్యక్తికి తాతల నుండి సంక్రమించిన ఆస్తి ఉందని దానిని వారి కుటుంబ పరిస్థితుల నిమిత్తం పలువురికి విక్రయించగా మిగిలిన స్థలంలో ఇల్లు నిర్మించుకుందామని అనుకున్న సందర్భంలో అతని స్థలం వెనక ఉన్న ఒక అగ్ర నాయకుడు అడ్డుకొని తన స్థలాన్ని ఆక్రమించుకోవడంతో పాటు మున్సిపల్ అధికారుల చేత తనను ఇబ్బందులు పెడుతున్నారని మురళీకృష్ణ చెప్పడం జరుగుతుందని ఆయన తెలిపారు. జరుగుతున్న పరిణామాలపై మున్సిపల్ అధికారులు పరిశీలించి బాధితునికి న్యాయం చేయకుండా మౌనం వహిస్తూ రోజులు గడపటం వెనక మర్మమేమిటి అని ఆయన ప్రశ్నించారు. బాధితుడు స్థానిక అధికారులతో పాటు జిల్లా అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి సైతం అర్జీలను అందించడం జరిగిందని అయినా అతనికి న్యాయం జరగకపోవడం సరికాదని ఆయన అన్నారు. ధనికులకు ఒకలా.. సామాన్యులకు ఒకలా అధికారులు ప్రవర్తించడం సరికాదని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు వారి తీరు మార్చుకొని సామాన్యుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యమ బాట చేపట్టి బాధితుడికి న్యాయం జరిగేంతవరకు సిపిఐ అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోతే దోమలు చేరి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలమయ్యే పరిస్థితులు ఉన్నాయని,



గృహాల మధ్య ఒక నాయకుడు తన ఇంటి నుండి మురికి నీరు రోడ్డుపైకి ప్రవహించేలా చేస్తూ దోమలకు నిలయాలుగా రోడ్డుపై మురికిని చేరుస్తూ అక్కడ నివసించే ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, మున్సిపల్ అధికారులకు తెలిపినా వాటిని అరికట్టాల్సిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకొని మురికి నీరు రోడ్డుపై రాకుండా ఉండాలని స్వచ్ఛభారత్ పేరుతో ప్రభుత్వం నిధులను కేటాయిస్తుందని అయినా చల్లా మురళీకృష్ణ పై కక్షపూరితంగా ఆ అగ్ర నాయకుడు ప్రవర్తిస్తూ రోడ్డుపైకి మురికి నీరును వదిలి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం సరికాదని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు అతనిపై చర్యలు తీసుకొని అక్కడి ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారి ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు.

# జనగణనలో కులగణన చేపట్టాలి..సిపిఐ సురేష్ బాబు




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపునిచ్చింది అని అందులో భాగంగా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగిందని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తెలిపారు. అనంతరం ఏవో కు వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారని తెలిపారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో–2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సి) వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు, షెడ్యూల్డ్ తెగల (ఎ) వారిపై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరమన్నారు. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరమన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమేనని, మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని, ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయన్నారు. ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్ట శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి అని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు మనమంతా నడుంకట్టాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయని, గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయారన్నారు. తెలంగాణాలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకనుగుణంగా ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మ గౌరవం కోసం, జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, ఉప్పుటూరి మాధవరావు, చేవూరి దుర్గాప్రసాద్, కల్వకురి హరిబాబు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు, సుభాను తదితరులు పాల్గొన్నారు.

# నేడు అన్నదాత రెండో విడత సుఖీభవ నిధులు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల కానున్నాయి. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరావు బుధవారం చేతుల మీదగా అన్నదాత సుఖీభవ రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు రూ. 2వేలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు రూ. 5వేలు మొత్తం రూ. 7వేల చొప్పున రైతులు ఖాతాల్లో జమ కానున్నాయి . నియోజకవర్గంలో లోని రైతులు ఈ కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా వ్యవసాయ సహాయక సంచాలకులు కే వి శేషా రెడ్డి ఒక ప్రకటన లో కోరారు.

# రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం: మంత్రి నాదెండ్ల




రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని, గతేడాదితో పోలిస్తే 36 శాతం అదనంగా కొనుగోలు చేశామన్నారు. క్షేత్రస్థాయిలో 16 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల అకౌంట్లో 24 గంటల్లోనే నగదు జమ చేస్తామన్నారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## సస్య రక్షణ చర్యలతో పంటలను కాపాడుకోవాలి.. ఏ ఓ శేషారెడ్డి




వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,మండలం లోని శ్యామీరపాలెం లో ఏవో కే వి శేషా రెడ్డి ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమ మంగళవారం నిర్వ హంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు దెబ్బతినకుండా సస్యరక్షణ చర్యలతో కాపాడుకోవాలని సూచించారు. స్థానిక రైతు కందిపంటను పరిశీలించారు. వ్యసాయాధికారుల సూచనల మేరకే మందులను వినియోగిం చాలని సూచించారు.

అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండో విడత నిధులు రేపు విడుదల కానున్నాయని ఏదైనా సాంకేతిక సమస్య వల్ల నిధులు జమ కాకుంటే సంబంధిత రైతుసేవ కేంద్ర సిబ్బంది ని సంప్రదించి కారణాలను తెలుసుకోవాలన్నారు.

## నేడే పద్మనాభుడి దీపోత్సవం



ఆనందపురం మండలం పందలపాకలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి రోడ్డు నిర్మించారు. ప్రభుత్వ భూమితో పాటు ప్రైవేటు భూమి కూడా ఆక్రమించారని తహశీల్దార్‌కు, స్థానిక పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అధికారులు విచారణ జరుపుతున్నారు. పందలపాకలో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసిన భూమికి రహదారి లేకుండా పోయింది. దీంతో వారి భూమి ముందు సర్వే నంబరు 52–1లో గల గెడ్డ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి దర్జాగా రోడ్డు నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వ భూమితో పాటు కొంతమంది ప్రైవేటు వ్యక్తుల స్థలాన్ని కూడా ఆక్రమించుకున్నారు. దీనిపై స్థానికులు, వీఆర్వో చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ జరుపుతున్నారు. అయితే ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు వెనుకాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మద్యం తాగాలని వేధిస్తున్నారు!

డబ్బులు డిమాండ్ చేస్తున్నారుసీనియర్లపై కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ సమక్షంలో వీసీకి ఫిర్యాదు చేసిన ఏయూ విద్యార్థిఆంధ్ర విశ్వవిద్యాలయంలో జూనియర్ విద్యార్థులను సీనియర్లు వేధిస్తున్నారు. మత్తు పదార్థాలు వినియోగించాలని ఒత్తిడి చేస్తున్నారు. ఈ విషయాన్ని వేధింపులకు గురైన ఒక విద్యార్థి మంగళవారం జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ సమక్షంలో ఏయూ వైస్ చాన్సలర్ దృష్టికి తీసుకువచ్చారు. వివరాల్లోకి వెళితే...మాదకద్రవ్య రహిత సమాజ స్థాపన లక్ష్యంగా కేంద్ర సామాజిక న్యాయ, సాధికార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 'నషా ముక్త అభియాన్' ప్రారంభించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఏయూలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేశారు. దీనిని వర్చువల్ విధానంలో లైవ్ స్ట్రీమింగ్ చేశారు. ఆడిటోరియంలో కార్యక్రమం ముగింపు సమయంలో ఒక విద్యార్థి లేచి మైక్ అందుకున్నాడు. అతని పేరు కౌశిక్ బిస్వాస్. బంగ్లాదేశ్‌కు చెందిన కౌశిక్ ప్రస్తుతం ఏయూలో బీబీఏ తొలి ఏడాది చదువుతున్నాడు. విదేశీ విద్యార్థులకు కేటాయించిన హాస్టల్‌లో ఉంటున్న తనను నెల రోజులుగా బంగ్లాదేశ్‌తోపాటు ఇతర దేశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు మద్యం తాగాలంటూ ఒత్తిడి చేస్తున్నారని వాపోయాడు. మద్యం తాగనని చెప్పినందుకు పలుమార్లు తనపై దాడి చేశారని, ఇదే విషయాన్ని విదేశీ వ్యవహారాల డీన్, ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్టు వెల్లడించాడు. సదరు విద్యార్థులను అధికారులు హెచ్చరించినప్పటికీ ఫలితం లేదని, ఇప్పటికీ తనపై వేధింపులు ఆగలేదని, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నాడు. దీనిపై స్పందించిన ఏయూ వీసీ నెల రోజులు కిందట జరిగిన ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మత్తు పదార్థాలు, మద్యం వంటివి వర్సిటీకి దూరంగా ఉండేలా చేస్తామని స్పష్టం చేశారు.

## జైశంకర్ స్పష్టమైన హెచ్చరిక!


కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉగ్రవాదంపై భారత్ వైఖరిని గట్టిగా వినిపించారు. భారత ప్రజలను ఉగ్రవాదం నుంచి రక్షించుకునే హక్కు తమ దేశానికి పూర్తిగా ఉందని ఆయన స్పష్టం చేశారు.రష్యాలో జరిగిన లిషాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ లో పాల్గొన్న ఆయన, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని సహించకూడదని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఉగ్రవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించే ధోరణి ఉండకూడదని జైశంకర్ బలంగా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం అనేది అన్ని దేశాలకు ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని ఆయన అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు. మూడు రోజుల రష్యా పర్యటనలో భాగంగా ఎస్సీవో సదస్సులో పాల్గొనేందుకు జైశంకర్ అక్కడికి వెళ్లారు.ఈ సదస్సుకు ముందు, రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లవ్రోవ్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇరువురు నేతలు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై సమగ్ర చర్చలు జరిపినట్లు సమాచారం.

## డెయిరీని పరిశీలిస్తున్న ఏపీడీడీసీఎఫ్ ఎండీ మురళీధర్

**పాలపొడి ఫ్యాక్టరీ, యంత్రాల పరిశీలన**

**స్థానిక అధికారులతో సమీక్ష**

**గతంలో పలుమార్లు సీఎం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి డాక్టర్ స్వామి**




ఒంగోలు, నవంబరు 18 ఉమ్మడి జిల్లాకు తలమానికంగా ఉన్న ఒంగోలు డెయిరీకి గత వైసీపీ ప్రభుత్వం సమాధి కట్టింది. ఆస్తులను ఆమూల్ సంస్థకు కట్టబెట్టే ప్రయత్నం చేసింది. వైసీపీ నిర్వా కం వల్ల డెయిరీ మూతపడగా, అమూల్ సేవలు జిల్లా రైతులకు ఉపకరించలేదు. కాగా గత ఎన్నికల ప్రచారంలోనూ, అంతకు ముందు యువగళం పాదయాత్రలోనూ జిల్లా రైతుల కోరిక మేరకు డెయిరీ పున రుద్ధరణపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ హామీ ఇచ్చా రు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం వచ్చాక జిల్లాలో అమూల్ కార్యకలాపాలను నిలిపివేశారు.

ఉద్యోగుల సమస్యలపై దృష్టి

ఈనేపథ్యంలో జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి చొరవ చూపి డెయిరీ అవసరాన్ని, గతంలో ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. ప్రాథమికంగా డెయిరీ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మంత్రి స్వామి.. అనంతరం సంస్థ పునరుద్ధరణ కోసం అధికారుల వద్ద ప్రయత్నాలు ప్రారంభిం చారు. అవసరమైన నివేదికలను ప్రభుత్వా నికి పంపేలా జిల్లా అధికారులకు సూచిం చారు. తదనుగుణంగా పూర్వపు కలెక్టర్ తమీమ్ అన్సారియా, ప్రస్తుతం ఉన్న జేసీ గోపాలకృష్ణ ఆ అంశంపై దృష్టిపెట్టి ప్రభుత్వానికి నివేదించారు. ఇదేసమయంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కూడా ఒకసారి సీఎంను కలిసి డెయిరీపై చర్చించారు. ఈక్రమంలో పాడి పరిశ్రమా భివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ మంగళవారం సాయంత్రం డెయిరీని సందర్శించారు. ఆ సంస్థలో కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న పూర్వపు డైరెక్టర్ వెంకటరమణతో కలిసి డెయిరీ ప్రాంగణం అంతా తిరిగి చూశారు. పాలపొడి ఫ్యాక్టరీని అలాగే వివిధ విభాగాలలో ఉన్న మిషనరీని పరిశీలించారు.

అధికారులతో సమావేశం ప్రస్తుతం డెయిరీ పర్యవేక్షకునిగా ఉన్న ఏపీడీడీసీఎఫ్ మేనేజర్ ఆర్.రాజమోహన్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధి కారి ఎన్.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులతో పలు అంశా లపై మురళీధర్ చర్చించారు. ప్రధానంగా డెయిరీ పునరు ద్ధరణ కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నివేదిం చాలని వారిని ఆదేశించారు. జిల్లాలో గతంలో ఒంగోలు డెయిరీ కార్యకలాపాలు జరిగిన గ్రామాలు, ప్రస్తుతం వాటిలో పాల ఉత్పత్తి, ఇతర అంశాలను పరిశీలించాలని సూచించారు. పశుసంవ ర్ధకశాఖ అధికారులు టి.జయచంద్ర, డాక్టర్ జె.శ్రీనివాస్, డాక్టర్ ఎన్.భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ అధికారికి భూవ్యవహారాల పర్యవేక్షణ బాధ్యత!



**జీవీఎంసీ ఎస్టేట్ అధికారిగా నియామకం**

**రాజకీయ పలుకుబడితోనే....**

**ఆ పోస్టులో రెవెన్యూ శాఖ అధికారి ఉన్నా**

**పక్కనపెట్టేసిన వైనం**

**జీవీఎంసీ పరిధిలో భూములు, రికార్డుల పరిరక్షణలో ఎస్టేట్ అధికారే కీలకం**

**అవగాహనలేని అధికారి ఏం చేస్తారని విస్మయం**

రాష్ట్రంలోనే అతిపెద్ద మునిసిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీ గుర్తింపుపొందింది. ఏ స్థానిక సంస్థకు లేనన్ని ఆస్తులు విశాఖపట్నం నగర పాలక సంస్థకు ఉన్నాయి. వాటిని అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు రికార్డులకు కస్టోడియన్‌గా ఎస్టేట్ అధికారి వ్యవహరించాలి. జీవీఎంసీ ఆస్తులను ఆక్రమించుకునేందుకు ఎవరైనా యత్నిస్తే చట్టపరంగా అడ్డుకోవడం, కోర్టులో కేసులుపడితే స్టాండింగ్ కౌన్సిల్‌కు అవసరమైన రికార్డులను అందజేసి భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించుకోవడం చేయాలి. అంతటి కీలకమైన పోస్టులో భూ వ్యవహారాల్లో ఆరితేరిన రెవెన్యూ శాఖ అధికారులను డెప్యూటేషన్‌పై నియమిస్తారు. కానీ ఇప్పుడు అగ్నిమాపక శాఖ అధికారిని నియమించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

జీవీఎంసీకి రూ.వేల కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. నగర పరిధిలో పార్కులు, ఓపెన్‌స్పేస్‌లు కలిపి 1300కి పైగా ఉన్నాయి. ఇవన్నీ ప్రైవేటు, వీఎంఆర్‌డీఏ లేఅవుట్‌ల ద్వారా జీవీఎంసీకి దఖలు పడ్డాయి. ఇవికాకుండా క్రీడా మైదానాలు, స్టేడియాలు, సామాజిక భవనాలు, కల్యాణ మండపాలతోపాటు నగర పాలక సంస్థకు చెందిన కార్యాలయాల భవనాలు వంటివి ఎన్నో ఉన్నాయి. వాటికి సంబంధించిన రెవెన్యూ రికార్డులకు ఎస్టేట్ ఆఫీసర్ కస్టోడియన్‌గా వ్యవహరిస్తారు. భూములకు సంబంధించిన వ్యవహారం కాబట్టి టౌన్‌ప్లానింగ్ అధికారులకు పెద్దగా ఉండదనే ఉద్దేశంతో రెవెన్యూ శాఖ నుంచి తహశీల్దార్ స్థాయి అధికారిని డెప్యూటేషన్‌పై నియమిస్తుంటారు. ఆ ఎస్టేట్ అధికారి ఆధ్వర్యంలో జీవీఎంసీ పరిధిలోని ఎనిమిది జోన్లలో టౌన్‌సర్వేయర్లు విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది. ఎవరైనా భవన నిర్మాణం కోసం లేదంటే క్రయ,విక్రయాల కోసం స్థలం/భూమికి సంబంధించిన సర్వే సర్టిఫికెట్ కావాలని జీవీఎంసీ కమిషనర్‌కు దరఖాస్తుచేసుకుంటే ఎస్టేట్ అధికారి ద్వారా సంబంధిత జోన్ టౌన్ సర్వేయర్‌కు పంపిస్తారు. టౌన్‌సర్వేయర్ ఆ భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించడంతోపాటు రికార్డుల పూర్వాపరాలను పరిశీలించి దాని స్వభావం, యజమాని, విస్తీర్ణం వంటి వివరాలతో నివేదిక తయారుచేసి ఎస్టేట్ అధికారికి అందజేస్తారు. ఎస్టేట్ అధికారి ఆ సర్వే రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు తన వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి సర్వేయర్ సక్రమంగానే నివేదిక ఇచ్చారని నిర్ధారించుకున్న తర్వాత కౌంటర్ సంతకం చేసి దరఖాస్తుదారుడుకు సర్టిఫికెట్ అందజేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా జీవీఎంసీకి చెందిన భూమి/పార్కు/గెడ్డ/భవనానికి సంబంధించిన స్థలాన్ని ఆక్రమించుకోవడం, కబ్జా చేసి నిర్మాణం చేపట్టడం చేస్తే ఆ స్థలానికి సంబంధించిన రికార్డులను పోలీసులకు లేదంటే టౌన్‌ప్లానింగ్ అధికారులకు అందజేసి పరిరక్షించాల్సిన బాధ్యత ఎస్టేట్ అధికారిపైనే ఉంటుంది. అలాగే చీఫ్ సిటీప్లానర్, కమిషనర్ వంటి ఉన్నతాధికారులకు ఏదైనా భూమికి సంబంధించిన అంశంపై సందేహం తలెత్తినా, ఫిర్యాదులు అందినా రికార్డులను పరిశీలించి వివరాలను వివరించాల్సిన బాధ్యత కూడా ఎస్టేట్ అధికారిపైనే ఉంటుంది. అందుకే ఎస్టేట్ అధికారి పోస్టులో భూ వ్యవహారాలు, వివాదాల పరిష్కారంలో అనుభవం కలిగిన సీనియర్ తహశీల్దార్ స్థాయి అధికారిని నియమిస్తుంటారు.

ఎస్టేట్ అధికారి ఉండగానే మరొకరు!

కానీ ఏం జరిగిందో తెలియదుగానీ తహశీల్దార్ స్థాయి అధికారిణి ఎస్టేట్ అధికారిగా ఉన్నప్పటికీ అగ్నిమాపక శాఖలో పనిచేస్తున్న ఒక అధికారిని తీసుకొచ్చి రెండో ఎస్టేట్ అధికారిగా నియమించారు. ఒకవేళ పనిఒత్తిడో, మరో కారణం చేతనో రెండో ఎస్టేట్ అధికారి అవసరమని భావించినా, భూవ్యవహారాలపై అవగాహన ఉన్న రెవెన్యూ శాఖ నుంచి మాత్రమే నియమించుకోవాలి.కానీ అందుకు విరుద్ధంగా నిర్ణయం తీసుకున్నారు. కొద్దినెలల కిందట డిప్యూటేషన్‌పై వచ్చినప్పటికీ ఈ విషయం బయటకు పొక్కలేదు. ఎస్టేట్ అధికారిగా ఉన్న రెవెన్యూ అధికారిణికి అధికారులు సైతం ప్రాధన్యం ఇవ్వకుండా అగ్నిమాపక శాఖ నుంచి వచ్చిన అధికారికే ప్రాధాన్యం ఇసున్నారు. తాజాగా కొంతమంది టౌన్ సర్వేయర్లతో సదరు అధికారి దురుసుగా వ్యవహరిస్తుండడంతో అగ్నిమాపక శాఖ అధికారి ఎస్టేట్ అధికారిగా నియమితులయ్యారనే విషయం బయటకు వచ్చింది. ఈ విషయం గురించి జీవీఎంసీ అధికారులతోపాటు కార్పొరేటర్లు సైతం ఉన్నతాధికారి వద్ద ప్రస్తావించగా, రాజకీయ పలుకుబడితో వచ్చారని సమాధానం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. అగ్నిమాపకశాఖ అధికారి జీవీఎంసీకి చెందిన విలువైన భూములు అన్యాక్రాంతం అయితే ఎలా గుర్తిస్తారు, వాటిని అడ్డుకునేందుకు ఎలాంటి నివేదిక తయారుచేయాలి? ఎవరికి అందజేయాలనేది ఎలా తెలుస్తుందని విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

## భాగస్వామ్య సదస్సులో విహంగ్ అడ్వంచర్స్ ఒప్పందం

విశాఖపట్నంలో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టడానికి అనేక సంస్థలు ఆసక్తిగా ముందుకువస్తున్నాయి. వీటిలో కొన్ని గత వారం జరిగిన భాగస్వామ్య సదస్సులో ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. విశాఖ మహా నగరాభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ఎనిమిదేళ్ల క్రితం హెలీ టూరిజం తీసుకువచ్చింది. బీచ్‌రోడ్డులో వుడా పార్కు నుంచి రుషికొండ వరకూ రూ.2,500 టిక్కెట్ పెట్టి ప్రయోగాత్మకంగా నడిపింది. విశాఖ నుంచి అరకులోయ కూడా నడపాలని యత్నించింది. సాంకేతిక కారణాల వల్ల అది ముందుకు వెళ్లలేదు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక అభివృద్ధి కోసం ఎటువంటి అనుమతులైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉండడంతో మళ్లీ హెలీ టూరిజం నగరంలో ప్రారంభించడానికి విహంగ్ అడ్వంచర్స్ సంస్థ సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో ఒప్పందం కుదుర్చుకుంది. రూ.20 కోట్లు వెచ్చించి గగన విహారాన్ని విశాఖ ప్రజలకు అందుబాటులోకి తేవడానికి నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు వల్ల 130 మందికి ఉపాధి లభించనుంది. వింగ్ మాస్టర్స్ కో అనే సంస్థ ఏరో అడ్వంచర్ స్పోర్ట్స్‌కు రూ.5 కోట్లు పెట్టుబడి పెడతామని, 70 మందికి ఉద్యోగాలు ఇస్తామని ఎంఓయూ చేసింది. టెర్మినల్ హెూల్డింగ్స్ అనే సంస్థ రూ.500 కోట్లతో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఒప్పందం చేసింది. ఇది శ్రీకాకుళం జిల్లాలో వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం. దీని ద్వారా 2,200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

విశాఖపట్నం పోర్టు రూ.100 కోట్ల వ్యయంతో ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్ నిర్మించింది. దీనిని సద్వినియోగం చేయాలని పర్యాటక శాఖ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. కార్డిలియో గ్రూపు ప్రతినిధులను తీసుకువచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడించింది. కాకినాడ–విశాఖపట్నం–భీమిలి మధ్య ఒక క్రూయిజ్ నడపాలని ప్రభుత్వం కోరింది. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. ఇది కాకుండా శాండీ క్రూయిజ్ ప్రైవేటు లిమిటెడ్ రూ.250 కోట్లతో క్రూయిజ్ మెరైన్ పెట్టడానికి ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గోల్ఫ్ కోర్సులు విశాఖపట్నంలో ముడసర్లోవ పార్కు పక్కనే ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఉంది. నేవీ అధికారులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు ఇందులో సభ్యులుగా ఉన్నారు. పెద్ద మొత్తంలో భూములు అవసరమయ్యే ఈ ప్రాజెక్టులకు పెట్టుబడులు పెట్టడానికి చాలామంది ముందుకు వచ్చారు. భోగాపురం, భీమిలి పరిసరాల్లో వీటికి భూములు కేటాయించే అవకాశం ఉందని సమాచారం. ప్లానెక్స్ రీసైక్లింగ్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ గోల్ఫ్ కోర్సుతో పాటు రిసార్ట్ కూడా పెడతామని ముందుకు వచ్చింది. రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టి, 4,200 మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. సన్‌విక్ గోల్ఫ్ అనే సంస్థ రూ.350 కోట్లు పెట్టుబడి పెట్టి 1,350 మందికి ఉద్యోగాలు ఇస్తామని ఎంఓయూ చేసింది.

